ఈనాడు 19.10.2014



# భవిష్యత్తు వ్యూహాలను గుర్తించాలి


వీడియో తీస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధురాలు


చర్చలు తిలకిస్తున్న బబ్లూ గంగూలీ


మురళి వాయిస్తున్న కళాకారుడు


సమావేశంలో చర్చిస్తున్న ప్రతినిధులు

**చెన్నేకొత్తపల్లి(కనగానపల్లి), న్యూస్‌టుడే:** ప్రస్తుతం విపరీతంగా వ్యాపించిన ఆర్థిక, రాజకీయ వ్యవస్థకు బదులుగా గ్రామస్థాయి నుంచి తగిన ప్రత్యామ్నాయాలను అందించగలిగిన చట్రాలను, యంత్రాలను, భవిష్యత్ వ్యూహాలను గుర్తించాలని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్నారు. శనివారం చెన్నేకొత్తపల్లి మండలం టింబక్టు కల్పవృక్ష కార్యాలయంలో వికల్ప సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సు రెండో రోజు శనివారం కూడా కొనసాగింది. మానవుడు భవిష్యత్తులో ఎలా మనుగడ సాగించాలన్న అంశంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. విభిన్న ప్రత్యేకాంశాలు, రంగాల మధ్య పరస్పర అనుకూల సంబంధాల ద్వారా భవిష్యత్తును భద్రంగా మలచుకోవచ్చని తీర్మానించారు. నూతనంగా చేపట్టే కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, మానసిక అంశాలు, వ్యక్తిగత ప్రయత్నాలను తదితర వాటిని ఉమ్మడిగా కలిపి సమగ్ర ప్రత్యామ్నాయ కార్యక్రమ రూపం కింద తెచ్చే ప్రణాళిక గురించి చర్చించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన ప్రదర్శనలు, దృశ్యరూపకాలు, బొమ్మలు, చిత్రాలపై ఆయా సంస్థల ప్రతినిధులు విడివిడిగా వివరణ ఇచ్చారు. గౌరవ ప్రద జీనవనోపాధికి ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయం, పశుపోషణ, వనాల పెంపకం, చేపలవేట, చేతి వృత్తులు తదితర వాటిని సమర్థంగా ఉపయోగించుకొనేలా ప్రజలను చైతన్యం చేయాలని నిర్ణయించారు. ఆయా సముదాయాలు ఆచరించడానికి ఇష్టపడుతున్న సంప్రదాయాలు, వృత్తులను ఇకపైనా కొనసాగడానికి, పరిరక్షించడానికి కృషి చేయాలని తీర్మానించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల ద్వారా వృత్తి విద్య నేర్చుకున్న కొంతమంది సమావేశంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఓ ప్రతినిధి వాయించిన పిల్లనగ్రోవి వీనులవిందుగా సభ్యులను ఆకట్టుకుంది. మరో ప్రతినిధురాలు సమావేశాన్ని వీడియోలో చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, టింబక్టు కలెక్టివ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 19.10.2014



# అన్నింటిలోనూ ప్రజల భాగస్వామ్యం ఉండాలి

## వికల్ప సంగమంలో వక్తలు




సదస్సులో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ఫ్లూట్ వాయిస్తున్న కళాకారుడు

చెన్నేకొత్తపల్లి:

ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణ, జీవనోపాదులపై ప్రజల భాగస్వామ్యం ఉండాలని, ఈ దిశగా వారిలో చైతన్యం తేవాలని టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ చైర్‌పర్సన్ మేరీ, కార్యదర్శి గంగూలీ పేర్కొన్నారు. మండల కేంద్రం సమీపంలోని కోన కణ్వాశ్రమం వద్ద టింబక్టు కలెక్టివ్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వికల్ప సంగమం అనే సదస్సు రెండవ రోజు శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ విద్య, ప్రత్యామ్నాయ రాజకీయాలు, ఆహార భద్రత, ప్రత్యామ్నాయ జీవనోపాదుల చర్చ జరిగింది. గంగూలీ,మేరీలు, మాట్లాడుతూ పార్టీలతో ప్రమేయం లేకుండా గ్రామాలను అభివృద్ధి చేసుకొనేలా గ్రామీణుల్లో అవగాహన పెంచాలన్నారు. ఆరోగ్య పరిరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపేలా చైతన్యం తేవాలన్నారు. పౌష్టికాహారం ఉన్న ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలి, రసాయనాలు వినియోగించకుండా పంటలు ఎలా సాగు చేయాలి, వాతావరణం కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, పశుపోషణ, అడవుల పెంపకం, చేతివృత్తులను ఎలా పెంపొందించేకోవానే విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పలువురు వారివారి కళలను ప్రదర్శించారు. కార్యక్రమంలో దాదాపు 45 స్వచ్ఛంద సంస్థల నుంచి 130 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్ర జ్యోతి 18. 10. 2014



హాజరైన స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు

అభివృద్ధి, ప్రపంచీకరణ పేరుతో పర్యావరణానికి

# ముప్పు

**సామాజిక తారతమ్యం పెచ్చుమీరుతోంది.. ప్రత్యామ్నాయాల వైపు అడుగు వేద్దాం.. వికల్ప సంగమం సమావేశంలో స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు**



జహీరాబాద్ సంస్థ ఏర్పాటు చేసిన ప్రదర్శన చిత్రం

**చెన్నేకొత్తపల్లి:** 'అభివృద్ధి, ప్రపంచీకరణ పేరిట పర్యావరణాన్ని పూర్తిగా నాశనం చేసుకుంటున్నాం.. వాటితో ఎన్నో విపత్తులు ఏర్పడి సామాజిక అసమానతలు పెరిగిపోతున్నాయి.. ఈ తరుణంలో ప్రత్యామ్నాయం వైపు దృష్టి సారించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంద'ని దేశీయ, విదేశీయ స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు ఉద్ఘాటించారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి సమీపంలోని టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ప్రపంచంలోని వివిధ స్వచ్ఛందసంస్థల వికల్ప సంగమం(ప్రత్యామ్నాయాల కూటమి) సమావేశం టింబక్టు కలెక్టివ్ చైర్‌పర్సన్ మేరీ వటమట్టం ఆధ్వర్యంలో ప్రారంభమైంది. మూడురోజుల సమావేశాల్లో భాగంగా మొదటిరోజు ఆయా స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మేరీ వటమట్టం మాట్లాడుతూ.. ప్రపంచీకరణ పేరిట ఆర్థిక అస మానతలకు నాంది పలకడం ఎంతో ఆవేదనకు గురిచేస్తోందన్నారు. దేశంలో ప్రజలను చైతన్యవంతులను చేసి పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా పేద, గొప్ప తారతమ్యాలు లేని సమాజాన్ని తీసు కు రావ చ్చన్నారు. అందుకు అందరూ కలిసికట్టుగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పేదరికం కూడా దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణం కలుషితం కావడం వల్ల ఆహార ఉత్పత్తు లు కూడా గణనీయంగా తగ్గి వ్యక్తిలో పోషకాహార స్థాయి లోపించి అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ఇటువంటి అసమానతలను తగ్గించాలనే ప్రయత్నాలు దేశ వ్యాప్తంగా ఎన్నో స్వచ్ఛందసంస్థలు చేస్తున్నాయన్నారు. సాంఘిక, ఆర్థిక సమానత్వం, పర్యావరణ సమతుల్యత, మానవజాతి సుఖమనుగడకు ప్రత్యామ్నాయాలు వెతకాల్సిన పరిస్థితి ఆసన్నమైందన్నారు. దేశంలోని పలు స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ.. అసమానతలు తగ్గడానికి ఇక నుంచి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై దేశాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధానంగా సుస్థిర వ్యవసాయం, సుస్థిర పశుపాలన, అడవుల సంరక్షణ, సామాజిక విద్య, సామాజిక ఆరోగ్యం పెంపొందించడం వల్ల దేశాన్ని ఆర్థిక అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవచ్చన్నారు. ఈ దిశగా ప్రతి స్వచ్ఛంద సంస్థ దేశవ్యాప్తంగా చైతన్యపరచి ప్రజల్లో మనోస్థైర్యం కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఇటువంటి వేదికల ద్వారా సమా జంలోని లోటుపాట్లను తెలుసుకోవడానికి వీలుంటుందన్నారు. క్లిష్టమైన అంశాలను సాధించాలంటే ఏ ఒక్క స్వచ్ఛంద సంస్థ ద్వారా సాధ్యం కాదని, స్థానికంగా ప్రజలను భాగస్వామ్యం చేసి ముందుకు తీసుకుపోవడం వల్లనే సాధ్యమవుతుందని పలువురు వక్తలు సూచించారు. ఈ ప్రయత్నాలన్నింటినీ ఒక తాటిపై నడిపించడం కోసం ఏర్పడినదే ఈ వికల్ప సంగమం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయా సంస్థల ప్రతినిధులు వారి వ్యక్తిగత వివరాలతో పాటు వారు చేసిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ, మతపరమైన ఉద్యమాలు, అనుభవాలను పంచుకున్నారు. పూణెకు చెందిన స్వచ్ఛందసంస్థ ప్రతినిధి ఆశిస్ కొఠారి, టింబక్టు చైర్‌పర్సన్ మేరీ, కార్యదర్శి బబ్లూ గంగూలీలు వికల్ప సంగమం ముఖ్య ఉద్దేశం, భవిష్యత్ ప్రణాళికలను సభ్యులందరికీ తెలిపారు. కార్యక్రమంలో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ, భూమి కాలేజ్, టింబక్టు కలెక్టివ్, జెనె క్యాంపేన్, మాటీ సంఘతం, పీపుల్స్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



స్వాగత తోరణం...



డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రదర్శన చిత్రం



సమావేశ అనంతరం చర్చిస్తున్న స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు

సాక్షి 18. 10. 2014

# పర్యావరణ రక్షణ కోసమే 'వికల్ప సంగమం'



సదస్సులో మాట్లాడుతున్న మేరి

**చెన్నేకొత్తపల్లి:** పర్యావరణ రక్షణకు పాటుపడుతున్న సంస్థలన్నింటినీ ఒక తాటిపై నడిపించడానికి వికల్ప సంగమం ఏర్పాటు చేశామని టింబక్టు కలెక్టివ్ సంస్థ సెక్రటరీ గంగూలీ, చైర్‌పర్సన్ మేరీ తెలిపారు. కోన కణాశ్రమం సమీపంలోని టింబక్టు కలెక్టివ్ కార్యాలయంలో శుక్రవారం వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చిన పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులతో సదస్సు ఏర్పాటుచేశారు. ముందుగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పరిచయాలు చేసుకోవడంతో పాటు వారి సంస్థలు చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. గంగూలీ, మేరీ మాట్లాడుతూ.. ముఖ్యంగా సుస్థిర వ్యవసాయం, పశుపోషణ, చేపల పెంపకం, అడవుల సంరక్షణ, సామాజిక విద్య, ఆరోగ్యం తదితర రంగాల్లో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థలను వికల్ప సంగమంలో భాగస్వాములను చేయడానికి నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సదస్సును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. కల్పతరువు చైర్‌పర్సన్ ఆశిష్ కొఠారి వికల్ప సంగమం ముఖ్య ఉద్దేశాలను వివరించారు.

ఈనాడు 18. 10. 2014





మాట్లాడుతున్న మేరీ బబ్లూ



ప్రత్యామ్నాయ విత్తనాలను శుద్ధి చేస్తున్న మహిళ

# పర్యావరణ రక్షణకు శ్రమిద్దాం

**☛ ప్రత్యామ్నాయం వైపు అడుగులు వేద్దాం ☛ టింబక్టు సమావేశంలో మేరీ బబ్లూ**



ప్రదర్శనలో ఉంచిన చిరుధాన్యాలు

**చెన్నేకొత్తపల్లి(కనగానపల్లి), న్యూస్‌టుడే:** పర్యావరణ రక్షణకు ముందుకు నడుస్తూ... అదే క్రమంలో వ్యవసాయంలో ప్రత్యామ్నాయ మార్గాల వైపు అడుగులు వేద్దామని టింబక్టు కలెక్టివ్ ప్రతినిధురాలు మేరీ బబ్లూ అన్నారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి మండలం టింబక్టు కలెక్టివ్ అటవీ కార్యాలయంలో 45 స్వచ్ఛంద సంస్థలకు చెందిన 120 మంది దేశ, విదేశీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సదస్సు 19 వరకు నిర్వహిస్తారు. ముందుగా ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తాము చేసిన సేవల గురించి వివరాల వెల్లడి, పరిచయ కార్యక్రమం నిర్వహించారు. మేరీ బబ్లూ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పనులు చేపట్టని కారణంగా పర్యావరణం నాశనం అవుతోందన్నారు. జీవన విధానంలో చోటు చేసుకున్న మార్పులతో జీవజాతులు ప్రమాదకర వాతావరణంలో మనుగడ సాగిస్తున్నాయని చెప్పారు. ఆర్థికాభివృద్ధి పరుగు తీయడంతో అనేక ప్రాంతాల్లో పర్యావరణ పరంగా అల్లకల్లోలాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మరోవైపు పేదరికం తారస్థాయికి చేరుతోందన్నారు. పౌష్టికాహారం అందక ప్రజలు తీవ్రంగా బాధపడుతున్నారని చెప్పారు. అనంతరం వికల్ప సంఘం ఆర్డీఎస్ కొఠారీ మాట్లాడుతూ మానవుడు భవిష్యత్తులో భద్రంగా మనుగడ సాగించడానికి వికల్ప సంఘం ఆధ్వర్యంలో ఒకే తాటిపై స్వచ్ఛంద సంస్థలు పని చేయాలని కోరారు. సుస్థిర వ్యవసాయం, పశువుల పెంపకం, అటవీ సంరక్షణ, సామాజిక విద్య, సామాజిక ఆరోగ్యం కోసం ప్రయత్నించాలని చెప్పారు. అందరూ సమష్టిగా పని చేస్తే తప్పకుండా పర్యావరణం, ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పించే అవకాశం ఉన్నట్లు సదస్సులో చర్చించారు. సదస్సులో ఏర్పాటు చేసిన చిరుదాన్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిరుధాన్యాలతో తయారుచేసిన పుష్పం ఆకారం ఆకట్టుకుంది. ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులూ టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యాలయం చుట్టూ ఉన్న ప్రకృతిని చూసి ఇతర ప్రాంతాల ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.



పుష్పం ఆకారంలో చిరుధాన్యాలు



కోనలో జరుగుతున్న టింబక్టు సదస్సులో మాట్లాడుతున్న బబ్లూ గంగూలీ



సదస్సుకు హాజరవుతున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



తాముచేసిన సేవల వివరాలు రాసిన పేపరును అతికిస్తున్న ప్రతినిధి

# ఈనాడు న్యూస్ పేపర్ ( 20.10.2014)





సదస్సుకు హాజరైన ప్రతినిధులతో బబ్లూ గంగూలీ

## ఉమ్మడి ఆలోచనతోనే మార్పు

**చెన్నేకొత్తపల్లి(కనగానపల్లి), న్యూస్‌టుడే:** వికల్ప సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు కలసికట్టుగా పని చేస్తూ పర్యావరణ పరిరక్షణ, విషపూరిత ఆహారం వంటి వాటిలో మార్పు తీసుకురావడానికి ఉమ్మడిగా ఆలోచనతో ముందుకు సాగాలని ప్రతినిధులు అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం టింబక్టు కలెక్టివ్ కార్యాలయంలో వికల్ప సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులుగా వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జరుగుతున్న సదస్సు ఆదివారం ముగిసింది. చివరిరోజు వివిధ ప్రధానాంశాలపై వారు చర్చించారు. గతంలో పూర్వీకులు వాతావరణం కలుషితం కాకుండా ప్రకృతిని ఆహ్లాదకరంగా మనకు అప్పగించారని, రాబోవు తరాలు మనమూ కూడా అలాగే అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటన్నదానిపై చర్చించారు. భవిష్యత్తులో పర్యావరణానికి భద్రత కల్పించడానికి వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, చేతివృత్తులు, జీవనోపాధి తదితర అంశాలపై పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానినంచారు. భవిష్యత్తు తరాల కోసం సంస్థలు కలసికట్టుగా మానవ జీవితాలకు సంబంధించిన భౌతిక, సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేలా కృషి చేయాలని చెప్పారు. అన్నింట్లోనూ ప్రజలకు సమాన హక్కులు, ప్రయోజనాలు కల్పించాలన్నారు. కుల, వర్గ, లింగ, జాతి మతపర అసమానతలను రూపు మాపి, సమాజంలో అణచివేతకు, దోపిడీకి గురవుతున్న అట్టడుగు ప్రజలకు తగిన గౌరవాన్ని కల్పించాలే ప్రయత్నించాలని తీర్మానించారు. పర్యావరణ పరిమితులు కేవలం ఆర్థిక వృద్ధి, జీడీపీలకే పరిమితమయ్యాయని, అలా కాకుండా సర్వ మానవ సంక్షేమానికి దోహద పడేలా స్థూల ఆర్థిక భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. పర్యావరణ రక్షణకు యువతకు నడుం బిగించాలని, ఇందుకు వారిని చైతన్యం చేయాలని చర్చించారు. సందేహాలు, సూచనలు, ఆలోచనలు, విధానాలను సదస్సులో ప్రతినిధులు వివరించారు. అనంతరం సదస్సుకు హాజరయిన ప్రతినిధులు టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకుడు బబ్లూ గంగూలీతో కలసి బృంద చిత్రం తీయించుకున్నారు.

### ప్రత్యామ్నాయాలు అవసరం



భావి తరాల భద్రతకు ప్రత్యామ్నాయ పంటలు పండించటం అవసరం. ఇందుకోసం సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించేందుకు కృషి చేయాలి. టింబక్టు కలెక్టివ్ సమాజ సేవ, ప్రకృతి అభివృద్ధికి పలు కార్యాక్రమాలు చేసింది. వికల్ప సంఘంలో సభ్యుడిగా పర్యావరణ పరిరక్షణకు చర్చించా. సదస్సులో భిన్న అభిప్రాయాలు చెప్పారు. త్వరలో నిర్ణయం తీసుకుంటాం.

**- ఆశిష్ కోఠారి, మహారాష్ట్ర**

### ఆర్థికం, పర్యావరణం సంక్షోభంలో ఉంది



దేశ ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం సంక్షోభంలో ఉంది. పార్టీలకు అతీతంగా వీటిని బాగుచేయడానికి ప్రయత్నించాలి. ఇందుకోసం అందరి సహకారంతో పని చేయాలని సదస్సులో చర్చించాం. సమావేశం వలన ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. చాలా సంతోషంగా ఉంది.

**- అతీస్‌మర్లీనా, ఢిల్లీ ఆమ్ ఆద్మీపార్టీ సభ్యురాలు**

### పర్యావరణాన్ని రక్షించాలి



మన పూర్వీకులు పర్యావరణాన్ని జాగ్రత్తగా కాపాడారు. ప్రస్తుతం మాత్రం దేశం ఆర్థికాభివృద్ధిపైనే దృష్టి పెట్టింది. యువత ముందుకు రాకపోతే పర్యావరణానికి భవిష్యత్తు ఉండదు. సాధారణంగా స్వచ్ఛంద సంస్థలు విద్య, ఆరోగ్యం, తదితర అంశాలపై సేవలు అందిస్తున్నాయి. కొత్త తరం భవిష్యత్తు కోసం ప్రకృతిని కాపాడాలి.

**- స్టాన్ డెకేకా, తమిళనాడు**

### సిద్ధాంతాల తయారీ అవసరం



వ్యవసాయం, మహిళా సంఘాలు, కల్పవల్లి వంటి వాటి ద్వారా సమాజానికి సేవలు అందిస్తున్నాం. కానీ ప్రత్యామ్నాయ పద్ధతిలో వికల్ప సంఘం నేతృత్వంలో అన్ని సంఘాలు ఒకటిగా ఉంటూ.. కొత్త కొత్త ఆలోచనతో పర్యావరణాన్ని కాపాడాలి. ఈ సదస్సుతో నూతన ఆలోచనలు తెలుసుకున్నాం. మహిళా సంఘ సభ్యులు వీడియో తీయడం, అదే విధంగా సేంద్రియ ఎరువులతో పంటల పండించడం వంటివి చర్చించాం. వికల్ప సంఘం ఉద్దేశాలు ప్రజలకు తెలిపి నిర్ణయం తీసుకుంటాం.

**- మేరీ బబ్లూ, చెన్నేకొత్తపల్లి**



కోనకు వెళ్ళే రహదారి ఇరువైపులా ఉన్న పచ్చని చెట్లు

## పచ్చదనానికి అచ్చమైన చిరునామా.. కోన

**చెన్నేకొత్తపల్లి(కనగానపల్లి), న్యూస్‌టుడే:** ఎక్కడ చూసినా పచ్చని మొక్కలు.. చెట్లు.. చల్లటి వాతావరణంతో ఆహ్లాదానికి అచ్చమైన చిరునామాగా నిలుస్తోంది.. కోన. చెన్నేకొత్తపల్లి మండలంలోని ఈ కోనకు వెళ్ళే రహదారికి ఇరువైపులా పచ్చని మొక్కలు, చెట్లతో పశ్చిమకనుమల్లో ప్రయాణిస్తున్నామా అనిపిస్తుంది. పచ్చదనంతో పాటు పరిశుభ్రత ఉండటంతో ప్రజలు ఇక్కడ గడపడానికి ఎంతో ఇష్టపడుతున్నారు. ప్రకృతికి సిద్ధంగా పెరిగిన మొక్కలపై టింబక్టు సంస్థ ప్రత్యేక చొరవ చూపి, నీటి నిల్వ కోసం పాదులు చేసి సంరక్షణ చేయడంతోనే ఈ పచ్చదనం ఏర్పరచుకుంది. కొండపై పెరిగిన మొక్కలతో చిట్టడవిగా ఏర్పడడంతో మూగజీవాలకు స్థావరంగా మారింది. కొండ సమీపంలో నిర్మించిన సమావేశ ప్రాంగణం పూర్తిగా ప్రకృతి సహజసిద్ధ వస్తువులతో ఏర్పాటుచేశారు. వెదురు బొంగలు, కొండలో దొరికిన బోద, మట్టి, ఇటుకలతో నిరించారు. ప్రతి ఒక్కరూ పచ్చదనంపై మక్కువ చూపితే.. సహజసిద్ధంగా ఏర్పడిన వాటితోనే మరో పచ్చటి లోకాన్ని నిర్మించవచ్చనడానికే ఈ కోన ఒక పచ్చటి సాక్ష్యం.

## సాక్షి న్యూస్ పేపర్ ( 20.10.2014)

అనంతపురం | సోమవారం | అక్టోబర్ | 20 | 2014 సాక్షి

# మానవీయ విలువలపై అవగాహన కల్పించాలి

**వికల్ప సంఘు సదస్సులో వక్తలు**



స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మేరి,గంగూలీ

చెన్నేకొత్తపల్లి: పర్యావరణం, ఆర్థికాభివృద్ధితోపాటు మానవాళికి దోహదం చేసే విలువలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఉందని టింబక్టు కలెక్టివ్ సంస్థ చైర్‌పర్సన్ మేరి,కార్యదర్శి గంగూలీ పిలుపు ఇచ్చారు. టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి సమీపంలోని కోన కణ్వాశ్రమం వద్ద ఉన్న సంస్థ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభమైన వికల్ప సంఘుం సదస్సు ఆదివారం ముగిసింది. సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పని చేస్తున్న 45 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఆహ్లాదక వాతావరణంలో జరిగిన ఈ సదస్సులో వారివారి రాష్ట్రాలలో సంస్థలు చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. గ్రామ పునరుజ్జీవనం ,జీవనోపాధి,యువత వలసలు వెళ్లకుండా చేపట్టాల్సిన చర్యలు, ప్రాంతీయ స్వయం-సంవృద్ధి, ఆర్థిక వ్యవస్థలు, ప్రత్యామ్నాయ విద్య, మానసిక అంశాలు, ఆహార స్వయం సంవృద్ధి, భద్రత, సామాజిక సామరస్యం అనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మేరి, గంగూలి మాట్లాడుతూ జీవావరణ సూత్రాలను పెంపొందించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రకృతిని అర్థం చేసుకొని దానిని కాపాడుకొనేలా ప్రతి సంస్థ కృషి చేయాలని సూచించారు. అనంతరం చిరుధాన్యాలతో పలు రూపాలు తయారు చేసి ప్రదర్శించారు.

## ఆంధ్ర జ్యోతి న్యూస్ పేపర్ ( 20.10.2014)

### ప్రస్తుత ఆర్థిక విధానాలు..

# అభివృద్ధికి అవరోధం

**ఆందోళన కలిగిస్తున్న సామాజిక, ఆర్థిక, పర్యావరణ సంక్షోభం .. ప్రత్యామ్నాయాలకు రూపమివ్వాలన్నదే వికల్పసంగమ ఆశయం. ముగింపు సమావేశంలో స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు.. (7లో...)**



వివిధ దేశాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు